మాంసాహారాన్ని వీడి శాఖాహారులుగా మారండి

మెర్సీ ఫర్ యానిమల్స్ ఇండియా ప్రచార కార్యక్రమంలో హీరోయిన్ దక్ష నాగర్కర్

బంజారాహిల్స్‌లోని రాడిసన్ హోటల్‌లో శాఖాహారాన్ని ప్రోత్సహించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న హీరోయిన్ దక్ష నాగర్కర్

బంజారాహిల్స్, మార్చి 5:మూగజీవాలను అత్యంత క్రూరంగా హింసించడం ద్వారా లభించే మాంసాహారాన్ని మానేసి ప్రతి ఒక్కరూ శాఖాహారులుగా మారి ఆరోగ్యకర, సంతృప్తికరమైన జీవితాలను గడపాలని టాలీవుడ్ హీరోయిన్ దక్ష నాగర్కర్ అన్నారు. మెర్సీ ఫర్ యానిమల్స్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాఖాహారాన్ని ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ప్రచార కార్యక్రమంలో భాగస్వామిగా మారిన సందర్భంగా బుధవారం హీరోయిన్ దక్ష నాగర్కర్ బంజారాహిల్స్‌లోని రాడిసన్ బ్లూ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తాను ఆరేండ్లుగా వెగాన్‌గా మారానని, మానవుడి ఆహారం కోసం జంతువులు అత్యంత దుర్భర జీవితాలను ఫార్మస్‌లో, ఫ్యాక్టరీల్లో అనుభవిస్తున్నాయన్న భావన ఎంతో దుఃఖాన్ని కలిగిస్తుందన్నారు. పాల ఉత్పత్తులు సైతం విషపూరితంగా మారిన తరుణంలో శాఖాహారం ఒక్కటే ప్రజలకు ఆరోగ్యాన్ని కలిగిస్తుందన్నారు. తమ సంస్థ ద్వారా జంతు హక్కుల పరిరక్షణకు కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో వేగాన్‌లను ప్రోత్సహించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మెర్సీ ఫర్ యానిమల్స్ సంస్థ సీఈవో నికుంజ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మెగా ఎంఎస్‌ఎంఈ క్యాంపు

ముచ్చింతల్‌లోని స్వర్ణభారత్ క్యాంపస్‌లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సైఫాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో బుధవారం మెగా ఎంఎస్‌ఎంఈ ఔట్‌రీచ్ క్యాంప్ జరిగింది. బ్యాంక్ ఆఫర్ చేస్తున్న ఎంఎస్‌ఎంఈ ప్రొడక్ట్స్‌పై అవగాహన కల్పించారు. 400 మంది వినియోగదారులు ఈ క్యాంపునకు హాజరైనట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 50మందికి పైగా లబ్ధిదారులకు సుమారు వంద కోట్ల విలువజేసే మంజూరు పత్రాలను అందించినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఇండస్ట్రీ సెంటర్ జనరల్ మేనేజర్ శ్రీలక్ష్మి, ఎంఎస్‌ఎంఈ జనరల్ మేనేజర్ జీకే.సుధాకర్, ఆర్‌ఎల్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.
– సిటీబ్యూరో, మార్చి 5(నమస్తే తెలంగాణ)

ఏప్రిల్ 7 నుంచి జీహెచ్‌ఎంసీ ఉద్యోగుల స్పోర్ట్స్ మీట్

సిటీబ్యూరో, మార్చి 5(నమస్తే తెలంగాణ): ఏప్రిల్ 7 నుంచి 10వ తేదీ వరకు జీహెచ్‌ఎంసీ ఉద్యోగులు, మీడియా, కార్పొరేటర్లతో కలిసి స్పోర్ట్స్ మీట్–2025 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జీహెచ్‌ఎంసీ అధికారులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పురుషులు, మహిళా ఉద్యోగులకు వేర్వేరుగా 10రకాల క్రీడలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, క్యారమ్స్, టెన్ని కాయిట్, మ్యూజికల్ చైర్స్ తదితర క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. ఒక్కొక్కరిని ఇన్‌చార్జి అధికారులతో పాటుగా పర్యవేక్షణ అధికారులుగా సంబంధిత డీసీలను జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి నియమించారు. గెలుపొందిన జట్టుకు నగదు పురస్కారం అందించనున్నామని, ప్రథమ బహుమతి రూ.10వేలు, ద్వితీయం రూ.6వేలు, మూడవ బహుమతి రూ.3వేలు అందించనున్నట్లు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-329213

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916 స్పాట్ క్యాష్.
NT-330701

TOURS & TRAVELS

★09/03/25: 8 జ్యోతిర్లింగాలు, 4 ద్వారకలు, సముద్రంలో శివలింగాలు (గుజరాత్); షిర్డీ: 14రో, 23యా; *07/04: రామేశ్వరం, కన్యాకుమారి, అరుణాచలం 23యా, 10రో; *21/05 పూరి, కోణార్క్, గిరిజాదేవి 8రో, 11యా. భాస్కరరావు, Ph: 9848486847.
NT-327495

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296.
NT-329032

WATER PROOFING

★శ్రీ సాయి భవానీ వాటర్ ప్రూఫింగ్: సీలింగ్, సైడ్‌వాల్స్, టెర్రస్, సీలింగ్, వాటర్ ట్యాంక్, సంపు, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజైనా 10 సంవత్సరాల వారంటీతో చేయబడును. 9948270898.
NT-329018

MULTIPLE EARNINGS

★Learn & Earn Training 4 Girls, Women, Boys, Men @ Your Free Time with Instant Profits in Gold, Currencies (All Countries), Lands (Flats, Villas, Shops, Hotels), Trading (O2C), SMS / Call: 8919835672.
NT-327481

RENTAL

★Luxurious 2550 Sft. 3BHK Fully Furnished Flat for Rent @ Rd.No. 36, Near Metro Piller 1679, Jubilee Hills, 4 A/Cs, 4 Geysers, 2 Car Parkings. Ph: 9246157358, 9908768148.
NT-330582

PLOT FOR SALE

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 1 లక్షకే 121 చ|| గజాల ప్లాటు నారాయణఖేడ్‌లో మామిడి, జామ, బత్తాయి మొక్కలతో EMI కలదు. Cont: 8500664291.
NT-330703

★శ్రీశైలం హైవే ఫ్యూచర్ సిటీ, ఫాస్ట్‌గా డెవలప్‌మెంట్ చెందుతున్న హైవే దగ్గర 8 లక్షలకే 200 గజాల ప్లాట్. సంప్ర|| 9396882299.
NT-329051

WANTED

★సొంత కారు ఉండి, HMDA & RERA & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS / AGMS / DGMS / GMS కావలెను. 7981217883.
NT-329207

CHANGE OF NAME

★I, MOUNIKA REDDY GANGULA, W/o. Basupally Rajendar Reddy, R/o. 9-1-224/A/2/34/10/1, Prashanth Nagar, Bapu Ghat, Langer House, Hyderabad-500 008, have Changed My Name as GANGULA MOUNIKA.
NT-331018

★I, RAMLAL, S/o. Kishanlal Waghray, R/o. 237, Legend Chimes, Kokapet, Hyderabad-500 075 will henceforth be known as RAMLAL WAGHRAY.
NT-09394

★I, KASULA PRIYANKA, D/o. Mulamalla Gopal Reddy, R/o. 11-5-453, Sri Sai Krupa Apartment, Flat No. 51, Redhills, Lakdikapul, Hyderabad-500 004, have Changed My Name to MULAMALLA PRIYANKA.
NT-41680

LOST

★I, SMT. NEKKALAPUDI SARADAMBA, W/o. Surapaneni Venkat Rathnam, R/o. P.No. 1092, Ayyappa Society, Madhapur, Serilingampally, Kothaguda, Hyd. I have Lost My Original Sale Deed Document bearing No. 6545/1990, Dt: 24-05-1990 at Sub-Registrar Office, Hayathnagar while House shifting at Serligampally on 05-01-2025. If anybody found, Call: 9502729525.
NT-330598

LOST

★I, SUNIL SANKHALA, S/o. Mahaveer Sankhala, R/o. 17-79 part & 80 part / 1605, Vishnupuri Enclave, Peerzadiguda Village, Medipally Mandal, Medchal-Malkajgiri District-39, Telangana, Lost my Original Sale Deed Document No. 8272/2019, SRO Uppal while travelling My House to Uppal. If found, please Cont: 8019863637.
NT-329131

★I, BALLEPU AMRAVATHI, W/o. Ballepu Nageshwar Rao, R/o. 23-5-623(B), Laldarwaza, Shah Ali Bhanda, Hyderabad, Lost My Original Indian Passport No: P5267577, while travelling City Civil Court, Chatta Bazar. If found, please Cont: 99494 98261.
NT-329130

★I, Mr. MOHAMMED MOAZZAM ALI, S/o. Late Dr. Shaik Ali, R/o. H.No. 12-13-1137, Street No. 11, Lane-4, Tarnaka, Lalaguda, Hyderabad, Presently Residing at House No. 2-10-13/48, New Banjara Enclave, Macha Bollaram, Hyderabad, TS-500 010, Passport No: B2583853. I Lost My mentioned Passport while I was shifting house. I noticed that I Lost my Passport. There after I searched and enquired all the places but I could not trace out the same. If found, pls. Contact me. Ph: 9849199681.
NT-327050

★I, JAGJEET SINGH, S/o. Late Kamal Singh, R/o. H.No. 14-8-495, Puraana Pool, Gandhi Statue, Hyderabad, TG, have Lost Original Partition Deed Doc.No. 1647/2014, J.S.R.O. Dhoodbowli on 7-2-25 during I travelled from home to ward & (HMWSSB) at Ghode Ki Khabar. If anyone found, pls. Cont: 9030474356.
NT-331019

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

టమాటలో నూతన హైబ్రిడ్ రకాలు అవసరం

వీసీ డా. రాజారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న వీసీ డా. రాజిరెడ్డి తదితరులు

వ్యవసాయ యూనివర్సిటీ, మార్చి 5: టమాటకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ ఉందని, వాతావరణ పరిస్థితులను తట్టుకుని అధిక దిగుబడినిచ్చే హైబ్రిడ్ రకాలను మరిన్ని మార్కెట్‌లోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని కొండాలక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ఉప కులపతి డా. రాజిరెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ఉద్యాన కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన నాణ్యత నిచ్చే నూతన టమాట రకాల రూపకల్పనపై అంతర్జాతీయ వర్క్‌షాప్‌కు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో వాతావరణ, పర్యావరణ మార్పులు, వైరస్ తెగుళ్లు,చీడపీడలను తట్టుకునే రకాలు, అధిక దిగుబడినిచ్చే, పరిశ్రమలకు అనుగుణంగా ఉండే ప్రాసెసింగ్ టమాట, హైబ్రిడ్ రకాలను రూపొందిస్తే ఎగుమతికి అవకాశాలు పెరుగుతాయన్నారు. వైరస్‌ను తెగుళ్లను, అధిక వేడిని తట్టుకునేందుకు అవసరమైన, జన్యులను ఆవిష్కరించి, టమాట రకాలలో జొప్పించామని, వాటిని త్వరలోనే ప్రపంచ వ్యాప్తంగా రైతులకు అందుబాటులో తీసుకువస్తామని, తైవాన్ దేశంలో అంతర్జాతీయ కూరగాయల పరిశోధనా కేంద్రం టమాట బ్రీడింగ్ సీనియర్ శాస్త్రవేత్త డా. అసఫ్ ఐబీసీజ్ అన్నారు. పరిశోధనా ఫలితాలు కాన్ఫరెన్స్ జనరల్ కార్యదర్శి, వర్సిటీ అసోసియేట్ ప్రొ. పిడిగం సైదయ్య, వర్సిటీ డీన్ డా. రాజశేఖర్, పరిశోధనా సంచాలకులు డా. లక్ష్మీనారాయణ, అంతర్జాతీయ ప్రోగ్రామ్స్ డైరెక్టర్ డా. శ్రీనివాసన్ ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డా. పిప్రశాంత్, మోజర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్, డా. పి.సైదయ్య, ప్రపంచ కూరగాయల కేంద్రం సైంటిఫిక్ అధికారి డా. వై. శ్రీనివాస్‌రెడ్డి, యూనివ్సిటీ శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు,పరిశోధనా విద్యార్థులు పాల్గొన్నారు.

యూజీసీ నూతన నిబంధనల ముసాయిదా, డిటెన్షన్ విధానాలను వ్యతిరేకించండి

సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ కొండా నాగేశ్వరరావు

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 5: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూజీసీ నూతన నిబంధనల ముసాయిదాను అందరూ వ్యతిరేకించాలని ఓయూ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కొండా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. డి టెన్షన్ విధానాన్ని వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని చెప్పారు. యూజీసీ నూతన నిబంధనలను వ్యతిరేకిస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాలలోని న్యూ సెమినార్ హాల్లో సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా హాజరైన నాగేశ్వరరావు మాట్లాడుతూ.. యూజీసీ నూతన నిబంధనల ద్వారా యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బతింటుందని అన్నారు. ఇది పూర్తిగా యూనివర్సిటీల విధ్వంసానికి, రాజకీయ జోక్యానికి ఆద్యం పోసే విధంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఏపీటీఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కే వేణుగోపాల్ మాట్లాడుతూ.. పాఠశాల విద్యలో డిటెన్షన్ విధానం తీసుకురావడం వలన బాల కార్మిక వ్యవస్థను పెంచి పోషించేందుకు ఉపయోగపడుతుందన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బలపడిన బీసీ వాదం

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

రవీంద్రభారతి,మార్చి5:టీచర్స్,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ వాదం బలపడిందని పలువురు బీసీ మేధావులు అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ మేధావుల ఫోరమ్ అధ్యక్షుడు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్, బీసీ సంఘం నాయకులు వట్టి జానయ్య, పోకపోతుల నరేందర్‌గౌడ్, గుజ్జ సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి మల్కం కోమరయ్య బీసీల మద్దతుతోనే గెలిచారన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌లకు వెన్నులో వణుకు పుట్టించామన్నారు. రోబోయే స్థానిక ఎన్నికల్లో బీసీ నేతలను గెలిపించుకుంటామని ఆయన స్పష్టం చేశారు.త్వరలోనే కరీంనగర్,వరంగల్‌ల్లో మేధోమదన సమావేశాలను ఏర్పాటు చేసి తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో కులచర్ల శ్రీనివాస్,నరసింహనాయక్, ఇతర బీసీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్

పద్మశాలీ సంఘం జాతీయ మహాసభలకు తరలిరావాలి

నారాయణగూడలోని పద్మశాలీభవన్‌లో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దుశ్యంతల, రూపా

హిమాయత్‌నగర్, మార్చి 5: నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈనెల 9వ తేదీన జరిగే అఖిల భారత పద్మశాలీ సంఘ 17వ జాతీయ మహా సభలకు పద్మశాలీలు అధిక సంఖ్యల్లో తరలివచ్చి విజయవంతం చేయాలని సంఘం మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు వనం దుశ్యంతల పిలుపునిచ్చారు. ఆ మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను బుధవారం నారాయణగూడలోని పద్మశాలీ భవన్‌లో ఆవిష్కరించారు. మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు గుంటక రూపా, నగర అధ్యక్షురాలు పోరండ్ల శారదలతో కలిసి వనం దుశ్యంతల మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. కార్యక్రమంలో మహిళా నేతలు చిలువేరు సునీత, బాసాని పద్మ, లక్ష్మి, శోభ, స్రవంతి, స్వప్న రాజ్, శశికళ, నోముల రేఖ, అర్చన, సుకన్య, క్రిష్ణ, సంతోషి, కీర్తన, గుండు అరుణ, నిర్మల, పి.అరుణ పాల్గొన్నారు.

టీజీవో నగర శాఖ మహిళా కార్యవర్గం ఎన్నిక

సిటీబ్యూరో, మార్చి 5 (నమస్తే తెలంగాణ) ః తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, హైదరాబాద్ శాఖ కార్యవర్గం సభ్యులు బుధవారం నాంపల్లిలోని టీజీవో కేంద్ర కార్యాలయంలో హైదరాబాద్ నగర మహిళా విభాగ కార్యవర్గాన్ని ప్రకటించారు. టీజీవో నగర శాఖ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కార్యదర్శి నిరంజన్ రెడ్డిలు కొత్తగా ఎన్నికైన మహిళా కార్యవర్గ సభ్యులకు పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. టీజీవో నగర శాఖ మహిళా విభాగానికి చైర్‌పర్సన్‌గా లావణ్య, కన్వీనర్‌గా యశోద, సలహాదారులు సబితా, స్వర్ణలత, స్వరూప రాణి, వైస్ చైర్ పర్సన్స్ సముజ్వల, పద్మలత, కో కన్వీనర్స్ అంజూమ్ ఆర, విష్ణు ప్రియ, ట్రెజరర్ నందిని, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంధ్యారాణి, పబ్లిక్ సెక్రటరీ ఏ వనజ, స్పోర్ట్స్ సెక్రటరీ ప్రసన్న కుమారి, ఈసీ మెంబర్లు శిరీష రెడ్డి, అపర్ణ, లలిత రాణి, మంజులత తదితరులు పాల్గొన్నారు.

అత్తాపూర్‌లో ఆర్‌ఎస్ బ్రదర్స్ ప్రారంభం

ఆర్‌ఎస్ బ్రదర్స్ నూతన షోరూంను ప్రారంభిస్తున్న సినీనటి నిధి అగర్వాల్, ఎండీలు రాజమౌళి, ప్రసాదరావు, వెంకటేశ్వర్లు

సిటీబ్యూరో: అత్తాపూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్‌ఎస్ బ్రదర్స్ షోరూమ్‌ను సినీనటి నిధి అగర్వాల్ ప్రారంభించారు. ఆర్‌ఎస్ బ్రదర్స్ రిటైల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు పి.వెంకటేశ్వర్లు, ఎస్.రాజమౌళి, టీ.ప్రసాదరావులతో కలిసి షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకుగాను ఆర్‌ఎస్ బ్రదర్స్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఆర్‌ఎస్ బ్రదర్స్ 13వ షోరూమ్ అత్తాపూర్ లో ఏర్పాటు చేయడం ద్వారా వినియోగదారులకు మరింత నాణ్యమైన వస్త్రాలను అందించనున్నామన్నారు. షోరూమ్ నిర్వాహకులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఫుడ్ సేఫ్టీ అధికారుల విస్తృత తనిఖీలు

నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులకు నోటీసులు

సిటీబ్యూరో, మార్చి 5(నమస్తే తెలంగాణ): ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న ఫుడ్ ఎస్టాబ్లిష్‌మెంట్లపై జీహెచ్‌ఎంసీ ఫుడ్‌సేఫ్టీ ఉక్కుపాదం మోపుతున్నది. ఆహార నాణ్యత ప్రమాణాలు పాటించని హోటళ్లు, రెస్టారెంట్లు, బార్లతో పాటు సూపర్ మార్కెట్లు, ఐస్‌క్రీం పార్లర్లు ఇతర వాటిపై విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు ఉల్లంఘించిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నది. ఇందులో భాగంగానే ఎఫ్‌బీ ఫుడ్స్, అంబర్‌పేట మాక్సం బేకరీ, జై మాత, గో ఫ్రెష్, వావ్ చిన్న, కేఎఫ్‌సీ, మలక్‌పేట స్వాగత్ బార్, స్నేహ చికెన్, ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ క్రిస్టల్ బార్, చిక్కడపల్లి మోర్ రిటెల్, జీడిమెట్ల వెంకటేశ్వర ఫోర్‌జెన్ ఫుడ్స్, మియాపూర్ ప్యూర్ ఓ నేచురల్‌లో తనిఖీలు నిర్వహించారు. ఇసామియా బజార్‌లో వెంకటేశ్వర మెడికల్ స్పోర్ట్స్, సుజాత డైరీఫాం, కోఠి గోకుల్ ఛాట్ బండార్, ఎంజె మార్కెట్‌లో కరాచీ బేకరీ, సంతోష్ దాబా, మదీన గూడలో మధురం టిఫిన్స్, మియాపూర్ సాయిఫుడ్స్, జవహర్‌నగర్ ఆహాబ్ ఎంటర్ ప్రైజెస్, బోలక్‌పూర్ 4 ఎం రెస్టారెంట్‌లలో అధికారులు తనిఖీలు చేపట్టారు. వంటగదులు అపరిశుభ్రంగా ఉన్నాయని, పారిశుధ్యం నిర్వహణ బాగలేదని అధికారులు గుర్తించారు. ఆహార భద్రత నిబంధనలు ఉల్లంఘించిన ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లకు నోటీసులు జారీ చేశామని, ల్యాబ్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు.

ప్రజా సమస్యలపై కళా గొంతుకై వినిపిస్తాం..

కళాకారులు వేదిక రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా మోహన్, వెంకటచారి

మోహన్

వెంకటచారి

జవహర్‌నగర్, మార్చి 5: ప్రజా సమస్యలపై కళాగొంతుకై వినిపిస్తామని, కళాకారుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తామని తెలంగాణ కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మోహన్ బైరాగి, వెంకటచారి అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం తెలంగాణ కళాకారుల వేదిక రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మోహన్ బైరాగి, వెంకటచారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వెంకటచారి మాట్లాడుతూ.. 30 ఏండ్లుగా ప్రజా ఉద్యమలతో అలుపెరగని పోరాటం చేస్తూ, సమస్యలు పరిష్కారమయ్యే దిశగా కృషి చేస్తున్నానన్నారు. జవహర్‌నగర్‌కు చెందిన కళాకారుడు వెంకటచారి రాష్ట్రస్థాయిలో కార్యదర్శిగా ఎన్నికవ్వడంతో జవహర్‌నగర్ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

ఎల్ఆర్ఎస్ విధి విధానాలపై వర్క్‌షాప్

సిటీబ్యూరో, మార్చి 5(నమస్తే తెలంగాణ):లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీంపై అవగాహన కల్పించేలా హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ వర్క్‌షాప్ నిర్వహించారు. బీఆర్‌కే భవన్‌లో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో నగరంలోని ఆర్కిటెక్చర్లు, లైసెన్స్ కలిగిన టెక్నికల్ పర్సన్స్, ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎల్ఆర్ఎస్‌ను పకడ్బందీగా అమలు చేసే క్రమంలో ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించడమే ఈ వర్క్‌షాప్ ఉద్దేశమన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న 25శాతం రాయితీ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. చెరువులు, కుంటలకు 200మీటర్లలో లేని ప్లాట్లకు మాత్రమే ఎల్ఆర్ఎస్ ఫీజులు జనరేట్ అవుతుందన్నారు. ఒకవేళ 200 మీటర్ల లోపు ఉంటే గనుక రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల నిరభ్యంతర పత్రాలతో క్రమబద్ధీకరించుకునే వెసులుబాటు ఉందన్నారు. అనధికారిక లే అవుట్లలో కనీసం 10శాతం ప్లాట్లను విక్రయించినా, విక్రయించకపోయినా.. ఇప్పుడు ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించే అవకాశం కల్పించామన్నారు.ఈ వర్క్‌షాప్‌లో ప్లానింగ్ డైరెక్టర్ల సమక్షంలోనే ఆర్కిటెక్చర్లు, టెక్నికల్ పర్సన్స్‌కు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.

భర్త వేధింపులకు భార్య ఆత్మహత్య

జవహర్‌నగర్, మార్చి 5: భర్త వేధింపులతో భార్య ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి ముత్తుస్వామికాలనీలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య తెలిపిన ప్రకారం.. జవహర్‌నగర్ కార్పొరేషన్ బాలాజీనగర్ ముత్తుస్వామికాలనీకి చెందిన వారు గత ఫిబ్రవరిలో మహేశ్, రమ్య(23) ప్రేమ పెండ్లి చేసుకున్నారు. అప్పటి నుంచి మహేశ్ పని లేకుండా తిరుగుతూ మద్యానికి డబ్బులు కావాలని రమ్యను వేధించేవాడు. గత రెండురోజుల కిందట మహేశ్ అతిగా మద్యం తాగి రమ్యను కొట్టాడు. ఈ విషయాన్ని రమ్య తల్లిదండ్రులకు చెప్పగా.. వారు సర్దిచెప్పి ఇంటికి పంపించారు. ఈనెల 4న మహేశ్ తాగివచ్చి భార్యతో గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోయాడు.దీంతో మనస్థాపానికి గురైన రమ్య మంగళవారం రాత్రి ఇంట్లోని ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది.రమ్య తల్లి ఐలమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది.కేసు నమోదు చేసి పోలీసులు నిందితుడు దాసరి మహేశ్‌ను బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

ఆరవ అంతస్తు పైనుంచి కింద పడ్డ విద్యార్థి

బ్రెయిన్ డెడ్‌గా వైద్యుల నిర్ధారణ

మియాపూర్, మార్చి 5:మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్‌లో క్వాంటం లీఫ్ పాఠశాలలో జాస్తిరాజా వెంకట హరిచంద్ర ప్రసాద్(14) పదవ తరగతి చదువుతున్నాడు. ఈనెల 3న పాఠశాల ఆరవ అంతస్తుపై నుంచి విద్యార్థి కిందపడి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే పాఠశాల నిర్వాహకులు యశోద దవాఖానలో చేర్పించారు.బుధవారం ప్రసాద్ బ్రెయిన్ డెడ్ అయినట్లుగా వైద్యులు ధ్రువీకరించారు. పాఠశాల యాజమాన్యం, విద్యార్థులను విచారించి కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

9వరకు స్మార్ట్ బజార్ ఆఫర్

సిటీబ్యూరో, మార్చి 5(నమస్తే తెలంగాణ): మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్మార్ట్ బజార్ ఐదు రోజుల మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం ప్రారంభించింది. ఫన్ కార్యక్రమాలు నిర్వహించి అలరించనున్నారు. సెలబ్రెటీ ఎంగేజ్‌మెంట్స్, బ్లాక్‌బ్లాస్టర్ ఆఫర్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు నిర్వాహకులు తెలిపారు. ఇన్‌ఫ్లూయెన్సర్స్, ఆర్‌జేలను కలుసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. బై వన్ గెట్ టూ ఆఫర్‌లు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రత్యేకంగా బ్యూటీ ఉత్పత్తులు బై 1 గెట్ 1 ఫ్రీ ఆఫర్ ఉందని తెలిపారు.

ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం

అబిడ్స్/ సుల్తాన్‌బజార్, మార్చి 5: జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం నూతన విద్యా విధానంలో అందిస్తున్న వివిధ రకాలైన ప్రోగ్రాములు విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడంతోపాటు అనేక రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం అన్నారు. ఇగ్నో ప్రాంతీయ స్నాతకోత్సవాన్ని నిజాం కళాశాలలో గల ఏసీ ఆడిటోరియంలో నిర్వహించగా.. ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2047 సంవత్సరానికి 100 సంవత్సరాల స్వతంత్ర భారతదేశం ప్రపంచంలోనే బలమైన ఆర్థిక శక్తిగా ఎదగడంలోనూ దేశంలోని ఆర్థిక అసమానతలను రూపుమాపడంలో యువ విద్యార్థులు, ఉద్యోగులు ముందంజలో ఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా భారత దూరవిద్య పితామహుడు తెలంగాణకు చెందిన ప్రొఫెసర్ జీ.రామ్ రెడ్డి సేవలను కొనియాడారు. హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రానికి సంబంధించి 2370 పీజీ, డిగ్రీ, డిప్లొమా సర్టిఫికెట్ స్నాతకోత్సవ డిగ్రీలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఇగ్నో ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ కె.రమేశ్ వార్షిక నివేదికను సమర్పించారు. కార్యక్రమంలో ప్రాంతీయ కేంద్రం సహాయక సంచాలకులు డాక్టర్ రాజు బోళ్ల, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేసి ఇగ్నో స్నాతకోత్సవాన్ని ప్రారంభిస్తున్న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఐఏఎస్ బుర్ర వెంకటేశం, నిజం కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. ఏవీ రాజశేఖర్